గణపయ్యకు ఘనమైన పూజలు


సూర్యాపేట : విద్యానగర్‌లో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు


సూర్యాపేట : 45వ వార్డులో అన్నదానం చేస్తున్న ఎంపీ లింగయ్యయాదవ్, గండూరి కృపాకర్


సూర్యాపేట : పీఎస్‌ఆర్ టౌన్‌షిప్‌లో అన్నదానం చేస్తున్న సభ్యులు


సూర్యాపేట రూరల్ : అన్నదానం ప్రారంభిస్తున్న నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, అన్నపూర్ణ


సూర్యాపేట రూరల్ : బుర్కపిట్ట తండాలో అన్నదానం చేస్తున్న సినీ హీరో రాగం చందు


తిరుమలగిరిలోని కృష్ణవేణి పాఠశాలలో పూజలు చేస్తున్న చిన్నారులు

సూర్యాపేట : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని విద్యానగర్‌లో సోమవారం కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కొల్లు సత్యనారాయణ రెడ్డి, హిమబిందు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అన్నదానం.. మహాదానం

అన్నదానం మహాదానమని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. సోమవారం విద్యానగర్‌లో మధు ట్రావెల్స్, 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, క్లాత్ మర్చంట్ పట్టణ అధ్యక్షుడు గండూరి కృపాకర్, కౌన్సిలర్ తాహేర్‌పాషా, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, నూకల వెంకట్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, మధు, బజ్జూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీఎస్‌ఆర్ టౌన్‌షిప్‌లో..

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుడకుడ సమీపంలోని పీఎస్‌ఆర్ టౌన్‌షిప్‌లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాత, టౌన్‌షిప్ అధ్యక్షుడు దొనకొండ రమేష్ సంధ్య, అధ్యక్షుడు నల్లా సురేష్‌రెడ్డి, సెక్రటరి కృష్ణ, ఉపాధ్యక్షుడు కొల్లు వెంకటరెడ్డి, వంగాల భూపాలరెడ్డి, పోరెడ్డి సంగమిత్ర, దేవరంపల్లి జయశేఖరరెడ్డి, కొల్లు దామోదర్ రెడ్డి, దేవరం వెంకటరెడ్డి, కోశాధికారి చాడ నరోత్తమ్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, కరుణాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : మంత్రి జగదీశ్‌రెడ్డి సూర్యాపేట ఎమ్మెల్యేగా మూడోసారి విజయం సాధించాలని సూర్యాపేట పట్టణ పరిధిలోని 18వ వార్డు గాంధీనగర్‌లో గణేశ్ విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, 13వ వార్డు అధ్యక్షుడు ఎస్‌కే. రఫీ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానం కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ ప్రారంభించారు. అనంతరం గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. బుర్కపిట్ట తండాలో ఉద్యమ కెరటాలు సినీ హీరో రాగం చందు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు నల్లగుంట్ల సత్యనారాయణ, బాణోతు జానునాయక్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపాల వద్ద సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించారు. కృష్ణవేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద నిర్వహించిన పూజల్లో చిన్నారులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం వినాయకుడి మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మద్దిరాల : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో ముక్కాల విక్రమ్‌రెడ్డి, మద్దెల మధు, మద్దెల వెంకన్న, బొమ్మెర యాకయ్యలు గణేశుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు అన్నదానం చేశారు.ఈకార్యక్రమంలో చామకూరి లింగయ్య,మద్దెల కాశీం,జలగం యాకస్వామి,ఆకుల లింగయ్య,తాళ్ల లింగయ్య,కుంచం వెంకన్న,గుడిసె మదారు.తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని రోళ్లబండ తండా గ్రామంలో బీజేపీ ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పి.లక్ష్మణ్‌రావు, రమావత్ మంగ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో గణేశ్ మండపం వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బాషపంగు భాస్కర్–రాణి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం 500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వల్లాల సతీష్, నరేష్, రమేష్, రిషిత్, సమరం, గౌతంరాజు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : వర్ధమానుకోటలో అల్లూరి సీతారామ రాజు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద సోమవారం భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినాయకుడి వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు యూత్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


నూతనకల్‌లో అన్నదానం చేస్తున్న నాయకులు


నాగారం : వర్ధమానుకోటలో అన్నదానం..


చివ్వెంల : రోళ్లబండ తండాలో ప్రత్యేక పూజలు చేస్తున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు


అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు


మద్దిరాల : కుక్కడంలో గణేశ్ నవరాత్రి వేడుకల్లో అన్నదానం చేస్తున్న భక్తులు

శోభాయాత్రలో డీజే సౌండ్స్ నిషేధం


సూర్యాపేట క్రైం : మాట్లాడుతున్న పట్టణ సీఐ

సూర్యాపేట క్రైం : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 27న నిర్వహించనున్న గణేశ్ నిమజ్జన శోభాయాత్రలో డీజే సౌండ్స్‌కు, బాణసంచా కాల్చడానికి అనుమతి లేదని సూర్యాపేట పట్టణ సీఐ రాజశేఖర్ అన్నారు. సోమవారం డీజే సౌండ్ సిస్టమ్ నిర్వాహకులకు పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఎవరైనా ఉత్తర్వులను ఉల్లంఘించి డీజే సౌండ్ సిస్టమ్ పెట్టినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీజే నిర్వాహకులు, పట్టణ ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట : ప్రశాంత వాతావరణంలో గణేశ్ నిమజ్జనం చేసుకోవాలని డీఎస్పీ నాగభూషణం, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్‌బండ్ వద్ద మీడియాతో మాట్లాడారు. నిర్వాహకులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సెప్టెంబర్ 27న నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, పట్టణ సీఐ రాజశేఖర్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన..

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 27న జరిగే వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని సోమవారం పెద్ద చెరువు కట్టను అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, కమిషనర్ దండు శ్రీనివాస్, లక్ష్మణ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో గణేశ్ నిమజ్జన కార్యక్రమాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తుంగతుర్తి సీఐ కె.బ్రహ్మామురారి అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. నిమజ్జనం సందర్భంగా నిర్వహించే శోభాయాత్ర వల్ల ఎవరికి ఇబ్బందులు కలుగకుండా నిర్వహణ కమిటీ వారు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. శాంతిభద్రత పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేట : ట్యాంక్ బండ్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు


తిరుమలగిరిలో పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నా


తిమ్మాపురం గ్రామపంచాయతీ ఎదుట ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు

అర్వపల్లి : సంక్షేమ పథకాలను బీఆర్‌ఎస్ కార్యకర్తలకు మాత్రమే మంజూరు చేస్తూ అర్హులైన పేదలను విస్మరించారని ఆరోపిస్తూ జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన ప్రదర్శన చేశారు. గ్రామ పంచాయతీ ఎదుట ధర్నా నిర్వహించారు. గృహలక్ష్మి, దళితబంధు పథకాలను అర్హులైనవారందరికి మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బుడిగె మల్లేష్‌యాదవ్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు బొడ్డు శంకర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య, అఖిలపక్ష నాయకులు రత్నం లక్ష్మాజి, ఎల్లెంల అవిలయ్య, జీడి నాగరాజు, బొడ్డు వెంకట్, చెర్కుపల్లి లక్ష్మణ్, బొల్లం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలి

నాగారం : రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దళిత బంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాలు కేవలం బీఆర్‌ఎస్ కార్యకర్తలకు ఇస్తూ అర్హులను విస్మరిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అధికారులు సర్వే చేసి పేదలను గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. ఆయనతో పాటు సీపీఎం నాయకులు కండె భిక్షం, వెంకటేశ్వర్లు, స్వరూప, అంజయ్య, రాములమ్మ, యాదమ్మ తదితరులు ఉన్నారు.

రెండో విడత గొర్రెల యూనిట్లు అందించాలి


తుంగతుర్తి : వినతిపత్రం ఇస్తున్న గొల్లకురుమలు

నూతనకల్ : రెండో విడతలో డీడీలు చెల్లించిన ప్రతి ఒక్కరికీ గొర్రెల యూనిట్లను అందజేయాలని కోరుతూ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకన్నకు సోమవారం వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని లింగంపల్లిలో 114మంది యాదవులు యూనిట్ల మంజూరు కోసం డీడీలు తీయగా 89మందికి మాత్రమే యూనిట్లను అందించారని తెలిపారు. అధికారులు స్పందించి డీడీలు చెల్లించిన వారికి గొర్రెలను పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ఉప్పుల పాపయ్య యాదవ్, మద్దు ప్రసాద్ రావు, పసుల అశోక్ యాదవ్, జటంగి నాగయ్య, వీరబోయిన సతీష్, మట్టిపెల్లి లక్ష్మయ్య, ఉప్పుల శ్రీను, బొల్క మహేష్, కొమరయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని బీవైఎస్ జిల్లా అధ్యక్షుడు నన్నెబోయిన సుధాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యాదగిరిరెడ్డికి వినతిప్రతం అంజేసి మాట్లాడారు. మండలంలో అనేక మంది గొల్లకురుమలు డీడీలు కట్టారని, కానీ ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేపట్టలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే డీడీలు కట్టిన వారికి గొర్రెలను పంపిణీ చేయాలని అన్నారు. లేనిపక్షంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీవైఎస్ నాయకులు శేఖర్, పరమేష్, వెంకన్న, యాకన్న, మల్లయ్య, భిక్షం, లింగయ్య పాల్గొన్నారు.

నీళ్లు, నిధులు, నియామకాలు కాంగ్రెస్ లక్ష్యం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంజులరెడ్డి

భానుపురి : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకుంటుందని, నీళ్లు, నిధులు, నియామకాలు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని టీపీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుంట్ల మంజుల రెడ్డి అన్నారు. సోమవారం సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద కాంగ్రెస్ పథకాలతో కూడిన 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. 1200 మంది అమరులు త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిధి జీవన్, సాయి తేజ, మోహన్ చారి, ఎం.నాని, ఇనిగల గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీలో పలువురి చేరిక


తిరుమలగిరిలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కార్యకర్తలు

నాగారం : ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో మండల పరిధిలోని ఈటూరుకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బోడ రమేష్, బోడ జ్యోతి, వంగూరి గిరి, వెంకటేష్, ఉపేందర్, యల్లయ్య, ఉషయ్య, శ్రీను, బాలరాజు, యల యాదగిరి, రవితో పాటు మరికొంత మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మండల అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, ఈదుల కిరణ్‌కుమార్, గొడిశాల యాదగిరి, శీల యాదగిరి, జక్కుల రాజు, సమ్మయ్య, యాదగిరి, రామచంద్రయ్య, శ్రీను, వీరేందర్, కరుణాకర్, తీగుళ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి


పాటలు పాడుతున్న యువకుడు

భానుపురి : సినీ సంగీత ప్రపంచంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం లేని లోటు తీరనిదని మనం వికాస వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఎస్పీ బాలు తృతీయ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. బాల బాలికలకు గుండా రమేష్ ఆధ్వర్యంలో పాటల పోటీలు నిర్వహించారు. అనంతరం జూనియర్, సీనియర్ విభాగాల్లో విజేతలైన శ్రీవల్లి, తోట శ్రీనిధి, తమోఘ్నకుమార్, జి ఉపేంద్ర, సరిత, నక్క శ్రీనివాస్‌లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలు ఎస్సీ రోజా దేవి, కల్లూరు నాగయ్య, పి.అనిల్‌కుమార్, కళాకారులు బుర్రి వెంకటేశ్వర్లు, దాసరి సత్యం, సాయి చందు, బోళ్ల సోమిరెడ్డి, చిట్టిపాక వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలు మరిచిన పాలకులు

ఆత్మకూర్ (ఎస్) : ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిన పాలకులు స్వప్రయోజనాల కోసం పాకులాడుతున్నారని బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు చందా కృష్ణమూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆత్మకూరులో రోడ్డు విస్తరణ పేరుతో పేదల ఇళ్లను కూలగొట్టి నేటికీ పరిహారం ఇవ్వలేదన్నారు. గృహలక్ష్మి, దళితబంధు పథకాల కింద ఇంతవరకు లబ్ధిదారుల ఎంపిక జరగలేదని, రాజకీయాలకు తావులేకుండా అర్హులకు న్యాయం చేయాలన్నారు. కోతుల బెడదతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నూతనంగా నిర్మించే పీఏసీఎస్ భవనాన్ని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్మించాలన్నారు. హరితహారంలో నాటిన మొక్కలు రోడ్డును కమ్మేశాయని తెలిపారు. భీమునికుంట నుంచి ఎక్స్‌రోడ్డు వరకు రోడ్డు బాగలేకపోవడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బైరెడ్డి వెంకటరెడ్డి, జలగం లక్ష్మయ్య, యువ మోర్చా నాయకులు పందిరి మాధవరెడ్డి, బట్టిపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌గా చంద్రమౌళి

నాగారం : ఈటూరుకు చెందిన బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళిని నాగారం మండల గ్రంథాలయ చైర్మన్‌గా సోమవారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నియమించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

సూర్యాపేటటౌన్ : ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంపీఎం ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులు పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, కౌన్సిలర్ రేణుక, ప్రిన్సిపల్ రేణుకదేవి, మున్సిపల్ సిబ్బంది శివప్రసాద్, జనార్దన్ రెడ్డి, సురేష్, సతీష్‌కుమార్, నాగమణి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

అర్వపల్లి : ప్రజలు పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పర్సాయపల్లి పంచాయతీ కార్యదర్శి అంజయ్య కోరారు. సోమవారం పర్సాయపల్లిలో స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ జరిపి, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు పోటీలు ఏర్పాటు చేశారు. పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సురేందర్, కొప్పుల ప్రభావతి, సవిత, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల విద్యాధికారి ఐ.శాంతయ్య కోరారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కూటీ, బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

సూర్యాపేట క్రైం : స్కూటీ బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన సూర్యాపేటలోని విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. పట్టణంలోని గిరినగర్‌కు చెందిన భారత రమేష్ స్కూటీపై గిరినగర్ నుంచి సూర్యాపేటకు వెళ్తుండగా సూర్యాపేట నుంచి గిరినగర్‌కు వెళ్తున్న మరో బైక్ అతని స్కూటీని ఢీకొట్టింది. దీంతో రమేష్ తలకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. కుమారుడు భారత వినయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సూర్యాపేట పట్టణ సీఐ రాజశేఖర్ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

అంగన్‌వాడీల డిమాండ్లు నెరవేర్చాలి

పెన్‌పహాడ్ : అంగన్‌వాడీల డిమాండ్లను నెరవేర్చాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. సీఐటీయూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ రణపంగ కృష్ణ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు బొలిశెట్టి భాస్కరమ్మ, మంగమ్మ, నాగలక్ష్మి, మంజుల, వజ్రమ్మ, జయమ్మ, జానీబేగం, బుజ్జమ్మ, ఉమాదేవి, విజయ, సుజాత పాల్గొన్నారు.

28 నుంచి సమ్మె

పెన్‌పహాడ్ : తమ సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 28 నుంచి సమ్మె నిర్వహించనున్నట్లు పలువురు మధ్యాహ్న భోజన కార్మికులు ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్‌కు సోమవారం సమ్మె నోటీసు అందజేశారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీ నర్ చెరుకు ఏకలక్ష్మి, మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా అధ్యక్షురాలు నర్సింగుల గీత మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, మధ్యాహ్న భోజనకార్మికుల మండలఅధ్యక్షుడు షేక్ అమ్మని, వెంకటమ్మ, ధనలక్ష్మి, మానస ఉన్నారు.

బాలికల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

చివ్వెంల : బాలికల చదువు పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన బేటీ పడావో–బేటీ బచావో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాల వచ్చే అనర్థాలు, మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు పల్లెల రాము, లక్ష్మణ్, భిక్షం, కవిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పథకాలతో గ్రామాలు అభివృద్ధి చేయాలి

పెన్‌పహాడ్ : సంక్షేమ పథకాలతో గ్రామాలను అభివృద్ధి చేయాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను అధికారులు వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పర్సాయపల్లిలో కోతుల పట్టివేత

అర్వపల్లి : పర్సాయపల్లిలో గత కొన్ని నెలలుగా కోతుల సమస్య తీవ్రమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కోతులు దాడిచేసి పలువురిని గాయపర్చాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు సంబంధిత జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోవడంతో చివరకు గ్రామ మిత్రమండలి సహకారంతో గ్రామస్తులు రూ.1.20లక్షల విరాళాలు సేకరించారు. ఆ డబ్బుతో ఏపీలోని నెల్లూరు నుంచి కోతులు పట్టేవారిని రప్పించి సోమవారం వారితో కోతులను పట్టే కార్యక్రమం ప్రారంభించారు. గ్రామంలోని కోతులను పట్టి సుదూరంగా అడవుల్లో వదిలివేయనున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతి

ఆత్మకూర్ (ఎస్): గట్టికల్లుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రేషన్ డీలర్ కోన శ్రీరాములు (75) ఆదివారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. శ్రీరాములు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతున్నారు. 40ఏళ్లుగా రేషన్ డీలర్‌గా పని చేస్తూనే కాంగ్రెస్‌లో ఎన్నో సేవలందించారు. శ్రీరాములు అంత్యక్రియల్లో కోన శ్రీనివాస్, సామ లింగారెడ్డి, అయోధ్య, నారగాని లింగయ్య, పెరం మోష, వెంకన్న, రామనాథం, జానికి రాములుతో పాటు రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు దామోదర్, అబ్బయ్య, గోవర్ధన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

అర్వపల్లి : 2023–24 సంవత్సరానికి గాను ఉపాధిహామీ పథకం కింద పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి గల రైతులు వారం రోజుల్లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఓ సీహెచ్.ఉపేందర్ కోరారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు ఈ తోటల పెంపకానికి దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు.

బీఆర్‌ఎస్ నుంచి సస్పెన్షన్

పెన్‌పహాడ్ : బీఆర్‌ఎస్ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న ఇద్దరు నాయకులను పార్టీ నుంచి తొలగించినట్లు మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు దొంగరి యుగేందర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. చీదెళ్లకు చెందిన బీఆర్‌ఎస్ బీసీ సంఘం మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య, మాచారం గ్రామానికి చెందిన బొల్లక లింగయ్యలు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడంతో ఎంపీ, మంత్రి ఆదేశాల మేరకు పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.

పటేల్ రమేష్‌రెడ్డికి టికెట్ ఇవ్వాలని వినతి


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : జాతీయ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సభ్యుడు, ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డిని సూర్యాపేట కాంగ్రెస్ నాయకులు సోమవారం హుజూర్‌నగర్‌లోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థిగా పటేల్ రమేష్‌రెడ్డికి టికెట్ కేటాయించాలని ఉత్తమ్‌ను కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన

సూర్యాపేట రూరల్ : సైబర్ నేరాల నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని షీ టీమ్ ఇన్‌చార్జ్ ఏఎస్‌ఐ పాండునాయక్ అన్నారు. సోమవారం బాలెంల సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల నియంత్రణపై పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మహిళాభద్రత, రక్షణకు 100కు డయల్ చేయాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సెల్‌ఫోన్ వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ ఎల్లారెడ్డి, ప్రన్సిపల్ శైలజ, మౌనిక, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేత

సూర్యాపేట క్రైం : జిల్లా హోంగార్డు శాఖ నందు విధులు నిర్వహిస్తున్న సక్రు నాయక్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. దీంతో ఆయన మృతికి ఎస్పీ రాజేంద్రప్రసాద్ సంతాపం తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ నాగభూషణం, పోలీసు సంఘం అధ్యక్షుడు రామచంద్రగౌడ్, ఆర్‌ఎస్‌ఐ అశోక్‌లు పోలీసు సంక్షేమ సంఘం ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

దీన్‌దయాళ్ జయంతి

తిరుమలగిరి : మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాళ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీహెచ్. హన్మంతు యాదవ్, రూరల్ అధ్యక్షుడు వేల్పుల బంగార్రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి


వినతిపత్రం ఇస్తున్న ప్రజాపంథా నాయకులు

సూర్యాపేట : సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అఖిల్, భూక్య రాంజీ, చంద్రకళ, రేణుక, ఏసోబు, సుధాకర్, వీరబాబు, వాజీద్, పరశురాం, ఉపేందర్, గౌరమ్మ, లక్ష్మి, బాజీ, శంకరమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

సూర్యాపేట క్రైం : రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి చెందిన ఘటన సోమవారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెన్‌పహాడ్ మండలం దర్మాపురం గ్రామానికి చెందిన మొండికత్తి భాగ్యమ్మ(51) ఈ నెల 23న గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై గ్రామం నుంచి సూర్యాపేటకు వస్తుండగా జమ్మిగడ్డ వద్ద హైదరాబాద్–విజయవాడ రహదారిపై బైక్ అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో భాగ్యమ్మ తలకు బలమైన గాయం కావడంతో స్థానిక జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పట్టణ సీఐ రాజశేఖర్ తెలిపారు. మృతురాలి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.